# జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

● ఎస్పీ కే నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 13 నగర నిజం : వికారాబాద్ జిల్లా ప్రజలు హెూలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి గురువారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెూలీ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ త్రిబుల్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలని ఆయన తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి మేఘన్న భరోసా ఆర్థిక సాయం

● ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి బృందం కుటుంబానికి అండగా ఉంటామని హామీ



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 14 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)వనపర్తి పట్టణంలో 1వ వార్డు చెందిన నందిమల్ల లక్ష్మి మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్ చుక్క రాజు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ మురళి, నందిమల్ల చంద్రమౌళి, పానుగంటి రంజిత్, ఆర్ టీ కిరణ్, నందిమల్ల వెంకటస్వామి, నందిమల్ల వెంకటేష్, ప్రేమ్, కమ్మరి రాజు, పోలేపల్లి మోహన్ రాజ్, సుగురు భాస్కర్, మహేష్, చుక్క చింటూ,అందరు కలిసి మరణించిన నందిమల్ల లక్ష్మి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి 5000 రు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది

# చేగూర్ గ్రామ యువ నాయకులు అన్నారం నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలు

● శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్...






షాద్నగర్ ప్రతినిధి మార్ 13 నగర నిజం : నందిగామ మండల తాజా మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో చేగూర్ గ్రామానికి చెందిన యువకుడు అన్నారం నరసింహా గౌడ్ జన్మదిన సందర్భంగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, శాలువాతో సంబంధించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజినీత వీరేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యం రాజు గౌడ్, నందిగామ మాజీ ఎంపీటీ సీ కుమారస్వామి గౌడ్, రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవపేట్ రవీందర్ గౌడ్, చేగుర్ రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ వార్డు సభ్యులు ఎం యాదగిరి గౌడ్, ఆవుల శివశంకర్, పబ్బే రవితేజ, గుండాల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల శ్రీశైలం, బుయని సతీష్ గౌడ్, ఎం నిరంజన్ గౌడ్, కొందుర్ ఎం రాజు గౌడ్, చంద్రం గౌడ్, మొగిలిగిద్ద జగన్ గౌడ్, ఎస్ శ్రీశైలం గౌడ్, బంటారం శివకుమార్ గౌడ్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, బలిజ నవీన్, ఈ పందు గౌడ్, వైన్స్ కుమార్, అన్నారం మహేష్ గౌడ్, రాజశేఖర్, వెంకట్ చారి, ప్రణవ్ గౌడ్, రాజేష్ గౌడ్, కళ్యాణ్ గౌడ్, హెూటల్ రాజు గౌడ్, అన్నారం హరికృష్ణ గౌడ్, విజయ్ భాస్కర్, దత్త గల భాస్కర్, కొత్తూరు రాజు, మైనార్టీ నాయకులు ఎండి కాలేజ్, పైల్వాన్, ఎందుకు ఖదీర్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా అన్నారం నరసింహ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంటారం మల్లేష్ గౌడ్



**షాద్నగర్ ప్రతినిధి మార్చి 13 నగర నిజం నందిగామ మండల పరిధిలో చేగూర్ గ్రామంలో బంటారం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నారం నర్సింహ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి తినిపించారు ఈ కార్యక్రమంలో చేగూర్ యువనాయకులు పాల్గొన్నారు.**

# స్పీకర్ కి మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని

● జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ డిమాండ్



గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 14 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు) : తెలంగాణ రాష్ట్ర గురువారం నాడు అసెంబ్లీలో స్పీకర్ అంటే గౌరవం లేకుండా స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఏకవచనం చేసిన వారి అనుచిత మాటలు వెనక్కి తీసుకోవాలని,అసెంబ్లీలో సీనియర్ ఎమ్మెల్యేగా జగదీశ్వర్ రెడ్డి విధానాన్ని వెంటనే క్షమాపణ చెప్పాలని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఖండించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం చూసి ఓర్వలేక దళిత బిడ్డ పై అహంకారంతో ఏహ్య భావంతో దళిత స్పీకర్ ను టిఆర్ఎస్ పార్టీ పదేపదే అవమానిస్తూ మాట్లాడిన జగదీష్ రెడ్డి వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ సరితమ్మ డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవ విజేతలుగా నిలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన

● జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ.



గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 15(ప్రతినిధి ఎర్రమను బాలరాజు)ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి శంకర్‌నాయక్ , అద్దంకి దయాకర్ , విజయశాంతి , మిత్రపక్షం సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమని,ఎన్నికైన అభ్యర్థులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ,ప్రజాసేవలో అత్యుత్తమంగా మరింత ప్రజాసేవలో రాణించాలని సరితమ్మ కోరారు.

# కొల్లాపూర్ డిసిసిబి బ్యాంకులో ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి చైర్మన్ మావిళ్ల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి సమావేశం



నాగర్ కర్నూలు జిల్లా: నగర నిజం మార్చి 14 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు )కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని డిసిసిబి బ్యాంకులో సంబంధిత సీఈవోలు, చైర్మన్ లతో గురువారం నాడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మావిళ్ళ పల్లి విష్ణువర్ధన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా క్రాప్ లోన్స్,ఎల్టీ రికవరీ అంశంపై రివ్యూ నిర్వహించారు.లోన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పురుషోత్తం రావు, కొత్తపేట చైర్మన్ కట్ట రాజ గౌడు, కొల్లాపూర్ చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, సీఈవోలు తదితరులు బ్యాంకు మేనేజర్,సిబ్బంది ఉన్నారు.

# రాళ్లగూడలో తల్లిని కడతేర్చిన తనయుడు

● తాగుడుకు బానిసై తల్లి చంద్రకళను దారుణంగా హత్య చేసిన కొడుకు

● నిందితుడు ప్రకాష్ ను అదుపులోకి తీసుకున్న ఆర్జీఐఏ పోలీసులు








ప్రకాష్(30) (నిందితుడు)



రాచమల్ల చంద్రకళ (55) (ఫైల్‌ఫోటో)

రాజేంద్రనగర్, మార్చి 13(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో దారుణం చోటుచేసుకుంది. తాగుడుకు బానిసైన ఓ కొడుకు... పేగు బంధాన్ని తెంచుకొని కన్నతల్లిని కడతేర్చాడు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ రాఘవేంద్ర కాలనీలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం ఈ దారుణానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి గ్రామానికి చెందిన రాచమల్ల చంద్రకళ (55) భర్త చనిపోవడంతో తన ఇద్దరు కొడుకులతో కలిసి గత కొంతకాలంగా రాళ్లగూడ సమీపంలోని రాఘవేంద్ర కాలనీలో నివాసముంటోంది. ఈ మేరకు పెద్ద కుమారుడు ప్రకాష్(30) వివాహం కావడంతో తను భార్యతో కలిసి విడిగా ఉంటుండగా తల్లి చంద్రకళ తన చిన్న కుమారుడు తో కలిసి నివాసం ఉంటోంది. అయితే పెద్ద కుమారుడు ప్రకాష్ పని పాటా లేకుండా మద్యానికి బానిస అయ్యాడు. ఈ మేరకు మద్యం తాగడానికి నిత్యం తల్లిని డబ్బుల కోసం వేధించసాగాడు. ఈ క్రమంలో తమ ఇంటి స్థలానికి సంబంధించిన పత్రాలు ఇవ్వాలని గత కొన్ని రోజులుగా ప్రకాష్ తల్లి చంద్రకళను వేధించసాగాడు. దీంతో కొడుకు వేధింపులను భరించలేకపోయిన తల్లి చంద్రకళ తన కుమారుడు ప్రకాష్ తో తనకు ప్రాణహాని ఉందంటూ ఇటీవల శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇంటి పత్రాల విషయంలో ప్రకాష్ తల్లి చంద్రకళతో ఘర్షణ పడ్డాడు. ప్లాట్ పత్రాలు ఇవ్వాలంటూ తల్లిని డిమాండ్ చేశాడు. ఇందుకు తల్లి చంద్రకళ ససేమిరా అంగీకరించలేదు. దీంతో కోపోద్రిక్తుడైన కొడుకు ప్రకాష్ బయటకు వెళ్లి పీకల దాక మద్యం సేవించి బుధవారం రాత్రి ఇంటికి వచ్చాడు. తాగి ఇంటికి వచ్చిన ప్రకాష్ మరోసారి ఇంటి కాగితాల విషయంలో తల్లితో గొడవకు దిగాడు. అయినప్పటికీ తల్లి చంద్రకళ ఇంటి పత్రాలు ఇవ్వలేదు. దీంతో కర్రతో తల్లి తలపై చితకబాదిన ప్రకాష్.... చంద్రకళ అపస్మారక స్థితికి చేరడంతో పక్కనే ఉన్న తో గ్యాస్ సిలిండర్ తలపై మోదీ అత్యంత కిరాతకంగా దాడికి పాల్పడ్డాడు. దీంతో స్థానికులు ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని సందర్శించిన ఆర్జిఐఏ పోలీసులు... తీవ్రంగా గాయపడ్డ చంద్రకళను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ బాలరాజ్ వెల్లడించారు. హతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిందితుడి పై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# శంషాబాద్‌లో ఘనంగా కామ దహనం

● మధురానగర్ తో పాటు ఎయిర్ పోర్ట్ కాలనీలో ఉత్సాహంగా కామ దహనం లో పాల్గొన్న కాలనీవాసులు

● కామ దహనంతో హెూలీ వేడుకలకు స్వాగతం పలికిన ప్రజలు



రాజేంద్రనగర్, మార్చి 13 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీ తోపాటు మండలంలో హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం నాడు హెూలీ పర్వదినం నేపథ్యంలో గురువారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని మధురానగర్ కాలనీ తోపాటు ఎయిర్పోర్ట్ కాలనీలో కామ దహనం వేడుకను ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు ఆయా కాలనీల్లో ప్రజలు పనికిరాని వస్తువులను ఒకచోట చేర్చారు. అనంతరం గురువారం రాత్రి హెూలీ పర్వదినానికి స్వాగతం పలుకుతూ కాలనీవాసులు కామ దహనం వేడుకలను నిర్వహించారు. మధురానగర్, రాళ్లగూడ, ఎయిర్పోర్ట్ కాలనీ, ఆర్ బి నగర్, సిద్ధాంతి, శంషాబాద్ తదితర కాలనీల్లో జనం కామ దహనం వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో శంషాబాద్ లోని వివిధ కాలనీల్లో హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు... ప్రజలకు హెూలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శంషాబాద్‌లో ఘనంగా మొల్లమాంబ జన్మదిన వేడుకలు

● మొల్లమాంబ 585వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, టిఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి





రాజేంద్రనగర్, మార్చి 13(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో దివంగత మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ మండల్ మొల్లమాంబ (కుమ్మరి సంఘం) కమిటీ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నాడు అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన మొల్లమాంబ 585 జయంతి వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తో పాటు, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్, సుష్మ మహేందర్ రెడ్డి (శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్), శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కొనమొల్ల భారతమ్మ నరసింహ, దీపా మల్లేష్ ముదిరాజ్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ మేరకు మొళ్ళమాంబ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... శంషాబాద్ లో దివంగత మొల్లమాంబ విగ్రహంతో పాటు ఆమె పేరుతో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. యువత ప్రతి ఒక్కరు మొళ్ళమాంబ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. మరోవైపు సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులో అనువదించడంలో మొళ్ళమాంబ చేసిన కృషి ఎనలేనిదని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అభిప్రాయపడ్డారు. యువత మొల్లమాంబ ఆశయాలను సాధించడానికి నిర్విరామంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, గులాబీ నేత కార్తీక్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కుమ్మరి సంఘం అధ్యక్షుడు కుమ్మరి నరేష్, సంఘం నేతలు కుమ్మరి శేఖర్, కుమ్మరి బాలరాజ్, కొన మొల్ల దేవేందర్, మహేష్ బాబు, కె కుమార్, శ్రీకాంత్, రమేష్, పాండు, భరత్, సత్తయ్య శ్యాములు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటాం

● బీజేపీ జిల్లా నాయకులు కంధాల బలదేవ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 13 ( నగరనిజం ) : ఆకస్మాత్తుగా మరణించిన జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని బీజేపీ జిల్లా నాయకులు కంధాల బలదేవ రెడ్డి అన్నారు. గురువారం తుర్కయంజాల్ జర్నలిస్టు కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీనివాస్ సంతాప సభలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు కంధాల బలదేవ రెడ్డి మాట్లాడుతూ... శ్రీనివాస్ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీనివాస్ మృతి సమాజానికి, కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. శ్రీనివాస్ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి, బీజేపీ రాష్ట్ర దళిత నాయకులు బచ్చిగల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ' విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి '

● సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నాగయ్య



ఇబ్రహీంపట్నం, మార్చి 13 ( నగరనిజం ) : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నాగయ్య అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం సమీపంలోని సిద్దార్థ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన నేషనల్ లెవెల్ కల్చరల్ ఫెస్ట్ సిద్దార్థ్ ఉత్సవ 2025 కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ నాగయ్య ప్రారంభించారు. అందులో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వారియొక్క కళలను ప్రదర్శించారు. మోహంది కాంపిటీషన్, రంగోలి, సోలో డాన్సు, గ్రూప్ డాన్స్, ఫాన్సీ డ్రెస్ లలో వారి ప్రతిభా పాట వాళ్ళను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నాగయ్య మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులు కళా సాంస్కృతిక రంగాల్లో ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లోనూ రాణించేందుకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనేదే తమ లక్ష్యమని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, డైరెక్టర్ భగత్, ప్రిన్సిపాల్ డాక్టర్ శేకర్ బాబూ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, కన్వీనర్లు ప్రొఫెసర్ రఘు, ప్రొఫెసర్ కీర్తివర్ధన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి





కొల్లాపూర్ మార్చి 13 ( నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) : చిన్నంబావి మండలం బెక్కెం గ్రామానికి చెందిన బత్తిని కృష్ణ రెడ్డి, కోసేకే రవీందర్ రెడ్డి రోడ్ ప్రమాదంలో మరణించారు. గురువారం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కొప్పునూరు గ్రామానికి చెందిన బంకుమిది నరసింహారెడ్డి ఆరోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.





# మోడల్ స్కూల్స్ లో కనీస వసతులు కల్పించాలి

● బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్

● బొంగులూర్ మోడల్ స్కూల్ సందర్శన



ఇబ్రహీంపట్నం, మార్చి 13 ( నగరనిజం ) : మోడల్ స్కూల్స్ లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఆదిభట్ల మున్సిపల్ బొంగులూర్ మోడల్ స్కూల్ ను ఆయన బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. స్కూల్ లో ఉన్న ఇబ్బందులు, కనీస వసతులు, సౌకర్యాలపై ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కనీసం విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమైందని దుయ్యబట్టారు. విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. సమాజాన్ని తీర్చిదిద్దే విద్యార్థులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కనీసం విద్యార్థులు తాగునీరు, మూత్రశాలలు లేక నానా అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల జీవితాలలో ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మోడల్ స్కూల్స్ లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇట్టి విషయంపై త్వరలో జిల్లా కలెక్టర్ ను కలువనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ నారాయణ యాదవ్, దళిత బీజేపీ రాష్ట్ర నాయకులు రమేష్, జిల్లా మీడియా కన్వీనర్ అశోక్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, సీనియర్ నాయకులు రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా భాస్కర్ గౌడ్



ఇబ్రహీంపట్నం, మార్చి 13 ( నగరనిజం ) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన గొల్లపల్లి భాస్కర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సేవాదళ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, డైరెక్టర్ మస్కు నర్సింహ, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, నల్లవెల్లి మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు శ్యాంసుందర్, హరికృష్ణ, మోతీలాల్, తిరుమలేశ్, రాకేష్, జంగయ్య, రాజేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ కు క్షమాపణ చెప్పాలి : సాతిరి ఎల్లేష్



ఇబ్రహీంపట్నం, మార్చి 13 ( నగరనిజం ) : దళితుడైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి, దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ... దళిత స్పీకర్ ఉండడం సహించలేక అహంకారంతో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ ని అవమానించడం సరైంది కాదన్నారు. వెంటనే జగదీశ్ రెడ్డి దళిత సమాజానికి, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎక్కడికక్కడ అడ్డుకొని ప్రత్యక్ష దాడుల కూడా వెనుకాడమని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. అలాగే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసి పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలనలో దళితులని నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దళిత సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని, దళితులు ఉన్నత పదవులలో ఉండడాన్ని చూసి ఓర్వలేక, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ.. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని అన్నారు.

# కురుమిద్ద గ్రామ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

● మాజీ వార్డు సభ్యులు బంధె రాజేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 13 ( నగరనిజం ) : కురుమిద్ద గ్రామ ప్రజలకు మాజీ వార్డు సభ్యులు బందె రాజేందర్ రెడ్డి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...హెూలీ పండుగ సంతోషంగా జరుపుకునే రంగుల ఉత్సవం అన్నారు. వయసుతో సంబంధం లేకుండా పిల్లలు, పెద్దలు అందరూ కూడా ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ కేరింతలతో జరుపుకునే పండుగ హెూలీ అన్నారు. ప్రజా ఆరోగ్య రక్షణ దృష్ట్యా సహజ సిద్ధమైన రంగులను వినియోగించాలన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలలో హెూలీ పండుగ ఒక భాగం అన్నారు. అనేక రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఎంత ఆడిన అలుపురాకుండ ఒళ్లంతా నిండే క్షణాలు ఈ హెూలీ పండుగకు దక్కుతుందన్నారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు వయస్సు మరిచి ఆడే ఒకే ఆట అయిన అందులో ఎన్నో మరపురాని క్షణాలు కొన్ని రోజులకు సరిపోయే ఆనందాన్ని ఇస్తాయని అన్నారు. ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తగా హెూలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు. హెూలీ పండుగలో శరీరానికి హని కలిగించే రంగులకు దూరంగా ఉండి కుటుంబ సభ్యులతో కలసి హెూలీ జరుపుకోవాలని తెలిపారు.

